మనం

కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

ఆదివారం | 25 | అక్టోబర్ | 2026 | పేజీలు: 6



జగ్గయ్యపేట సమగ్ర అభివృద్ధి

కూటమితోనే సాధ్యం


శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తనయుడు శ్రీరామ్ కృష్ణ పవన్

జగ్గయ్యపేట అక్టోబర్ 24 మనం న్యూస్ : జగ్గయ్యపేట సమగ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని కూటమి బలపరిచిన అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికలలో అఖండ విజయంతో గెలిపించా లంటూ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తనయుడు శ్రీరామ్ కృష్ణ పవన్ విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 19, 20వ వార్డులలో శ్రీరామ్ కృష్ణ పవన్ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. 20వ వార్డు కౌన్సిల్ సభ్యులు గా సంగేపు బుజ్జి బాబు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, 19 వ వార్డు కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థి షేక్ జాన్ పాషా , చైర్మన్ అభ్యర్థి నరేంద్రుల వినీత విజయాన్ని కాంక్షిస్తూ వార్డులలో కృష్ణ పవన్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కృష్ణ పవన్ మాట్లాడుతూ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నా రని జగ్గయ్యపేట పట్టణం గత ఐదు సంవత్సరాలలో చరిత్రలో ఎన్నడూ లేనంత అభివృద్ధి సాధించిందని ఆ అభివృద్ధి కొనసాగాలంటే కూటమి ప్రభుత్వ పాలన రావాలని కృష్ణ పవన్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత రామారావు, పు న్న ఉపేంద్ర, శీను, నరసింహారావు తదితర తెలుగుదేశం ,కూటమి నేతలు పాల్గొన్నారు.

23వ వార్డు లో జనసేన అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ యువనేత సామినేని ప్రశాంత్ బాబు విస్తృత ప్రచారం

జగ్గయ్యపేట అక్టోబర్ 24 మనం న్యూస్ : జగ్గయ్యపేటమున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని 23వ వార్డు కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థి గొల్లపూడి గురవమ్మ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను తనయులు యువనేత సామినేని ప్రశాంత్ బాబు 23 వ వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. జగ్గయ్యపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం రాష్ట్ర సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని కూటమి బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని సామినేని ప్రశాంత్ బాబు ఈ సందర్భంగా ప్రచారం నిర్వహించారు. 23వ వార్డులో కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థి గొల్లపూడి గురవమ్మ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు జనసేన నేత గొల్లపూడి ముక్తేశ్వరరావు, కూటమి నేతలు పెద్ద సంఖ్యలో మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు.





ఏడుగురు టీడీపీ నేతలపై సస్పెన్షన్

రెబల్స్‌గా పోటీ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకున్న టీడీపీ

విజయవాడ కార్పొరేషన్ ఎన్నికల సీట్ల సర్దుబాటులో అసంతృప్తి

సస్పెండైన నేతలతో పార్టీకి సంబంధం లేదని స్పష్టీకరణ

విజయవాడ, మనం ప్రత్యేక ప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికల వేళ టీడీపీ క్రమశిక్షణ చర్యలు చేపట్టింది. విజయవాడ కార్పొరేషన్లో కూటమి ధర్మానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ, రెబల్స్‌గా పోటీ చేస్తున్న ఏడుగురు నేతలను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది.సస్పెండైన వారిలో కాకొల్లు మహేంద్ర నాథ్ (బాబీ), దేవరపు మాల్యాద్రి, గెడ్డం శ్రీనివాసరావు, కోట నారాయణ, చంద్రశేఖర్, కొమ్మినేని సురేశ్, మాదాల సత్యవతి ఉన్నారు. ఈ నేతలతో టీడీపీకి ఇకపై ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది.

ఎందుకీ సస్పెన్షన్?

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా పోటీ చేస్తున్నాయి. ఈ క్రమంలో విజయవాడ కార్పొరేషన్లోని కొన్ని డివిజన్లను పొత్తులో భాగంగా జనసేన, బీజేపీలకు కేటాయించారు. అయితే, టీడీపీ నుంచి టికెట్ ఆశించి భంగపడిన కొందరు నేతలు అసంతృప్తికి గురై రెబల్గా, స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగారు.ముఖ్యంగా 69వ డివిజన్ను కూటమి ఒప్పందంలో భాగంగా జనసేన పార్టీకి కేటాయించారు. అక్కడ టీడీపీ టికెట్ ఆశించిన కాకొల్లు మహేంద్రనాథ్ (బాబీ) పార్టీ ఆదేశాలను ధిక్కరించి రెబల్గా నామినేషన్ వేశారు. నామినేషన్ ఉపసంహరించుకోవాలని పార్టీ సూచించినా ఆయన పట్టించుకోలేదు. అలాగే, 1వ డివిజన్లో టీడీపీ అధికారిక అభ్యర్థి గుడిపాటి సౌజన్య కాగా, భర్యకు టికెట్ ఆశించిన కొమ్మినేని సురేశ్, మాదాల సత్యవతి వంటి వారు స్వతంత్రులుగా పోటీకి దిగారు.ఈ రెబల్ అభ్యర్థులకు సహకరిస్తున్న వారిని కూడా పార్టీ గుర్తించింది. మహేంద్రనాథ్తో పాటు ఆయనకు మద్దతిస్తున్న దేవరపు మాల్యాద్రి, గెడ్డం శ్రీనివాసరావు, కోట నారాయణ, చంద్రశేఖర్లను కూడా పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. కూటమి ధర్మాన్ని పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఈ చర్యల ద్వారా పార్టీ అధిష్ఠానం స్పష్టమైన సంకేతాలు పంపింది.

స్వతంత్రులుగా

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మధ్య కుదిరిన సీట్ల సర్దుబాటులో భాగంగా కొన్ని స్థానాలు మిత్రపక్షాలకు దక్కాయి. అయితే, గత కొంతకాలంగా పార్టీ కోసం పనిచేస్తున్న కొందరు టీడీపీ నేతలు ఈ సర్దుబాటుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధిష్ఠానం మాటను పక్కనబెట్టి, కూటమి అధికారిక అభ్యర్థులకు వ్యతిరేకంగా స్వతంత్రులుగా బరిలోకి దిగారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తున్నా వారు వెనక్కి తగ్గకపోవడంతో, కూటమి విజయ అవకాశాలను దెబ్బతీస్తున్నారనే కారణంతో సదరు ఏడుగురు నేతలను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగిస్తూ సస్పెన్షన్ వేటు వేశారు.

అత్యంత ప్రతిష్టాత్మకం

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో కూటమి గెలుపు అత్యంత ప్రతిష్టాత్మకం. ఇక్కడ ఓట్ల చీలిక వస్తే అది ప్రతిపక్ష వైఎస్సార్సీపీకి లాభిస్తుందని చంద్రబాబు ముందే అంచనా వేశారు. అందుకే, రెబల్స్ విషయంలో ఎలాంటి మొహమాటాలకు పోకుండా కఠినంగా వ్యవహరించాలని స్థానిక ఇన్-చార్జిలకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సస్పెన్షన్ల ప్రభావంతో మిగిలిన నియోజకవర్గాల్లోని రెబల్ అభ్యర్థులు కూడా అలర్ట్ అయ్యే అవకాశం ఉంది. క్రమశిక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని టీడీపీ స్పష్టం చేయడంతో, విజయవాడ కార్పొరేషన్ మరియు పరిషత్ ఎన్నికల సర్కిల్స్‌లో ఈ వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.



శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్నవితరణ

గాంధీనగర్, అక్టోబర్ 24 (మనం న్యూస్): శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీబాబు ఆధ్వర్యంలో శనివారం పాత ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఈ కార్యక్రమం జరిగింది.కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నవితరణ చేశారు. గత ఆరు సంవత్సరాలుగా నిరంతరంగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. దాతలు మోహన్ పబ్లికేషన్స్ (రాజమండ్రి) రామచంద్రరావు మరియు పుప్పాల శ్యామంతిక సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ



కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, గద్దల ధనలక్ష్మి, దత్తి జ్యోతి, పబతి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట సమగ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం





36వ వార్డులో చైర్మన్ అభ్యర్థి నరేంద్రుల వినీత తో కలిసి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ఇంటింటి ప్రచారం

జగ్గయ్యపేట,అక్టోబర్24 మనం న్యూస్: జగ్గయ్యపేట సమగ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. జగ్గయ్యపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నరేంద్రుల వినీత విజయాన్ని, అలాగే పట్టణంలోని 36వ వార్డు కూటమి బలపరిచిన అభ్యర్థి చావా సునీత విజయాన్ని కాంక్షిస్తూ, శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య 36వ వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఒక్కరికీ వివరించారు. జగ్గయ్యపేట పట్టణ సమగ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, అందుకు మున్సిపాలిటీలో కూడా కూటమి అభ్యర్థులు గెలవడం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ అమూల్యమైన ఓటును వినియోగించుకుని, కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. వార్డు ప్రజలు కూడా ఎమ్మెల్యేకు ఆత్మీయ స్వాగతం పలికి, కూటమి అభ్యర్థులకు తమ పూర్తి మద్దతును తెలియజేశారు. ప్రచారం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు, రంగాపురం రాఘవేంద్ర,తెలుగుదేశం పార్టీ తరపున గట్టేటి ప్రసాద్, గింజుపల్లి కృష్ణ, గుత్తా సురేష్; జనసేన పార్టీ తరపున ఈమని కిషోర్, మోసిన్; బీజేపీ తరపున మన్నే శ్రీనివాసరావు తదితరులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

అత్యంత సంక్లిష్ట స్ట్రోక్ కేసులకు కామినేనిలో విజయవంతంగా చికిత్సలు

- మెకానికల్ థ్రాంబెక్టమీ, బేసిలర్ ఆర్టరీ స్టెంటింగ్తో ఇద్దరు బాధితులకు నాడీ సంబంధిత వైకల్యాలు లేకుండా కోలుకున్న వైనం
- స్ట్రోక్ లక్షణాలను గుర్తించిన వెంటనే ఆసుపత్రికి చేరుకోవాలి
- సకాలంలో చికిత్సతో ప్రాణాలు కాపాడవచ్చు
- సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్టులు, స్ట్రోక్ నిపుణులు డాక్టర్ కృష్ణవేణి వానపాల, డాక్టర్ లక్ష్మీప్రియ ఇనపకోళ్ల
- కామినేని న్యూరో విభాగంలో అత్యాధునిక సదుపాయాలతో సమగ్ర చికిత్సలు
- కామినేని క్లస్టర్ హెడ్ సునీల్ కుమార్

గాంధీనగర్ అక్టోబర్ 24 మనం న్యూస్: ప్రాణాపాయ స్థితికి దారితీసే సంక్లిష్టమైన స్ట్రోక్ కేసులకు అత్యాధునిక వైద్య సదుపాయాలు, నిపుణుల సమన్వయంతో విజయవంతంగా చికిత్స అందిస్తూ కామినేని ఆసుపత్రి మెరుగైన ఫలితాలను సాధిస్తోంది. స్ట్రోక్ డే సందర్భంగా నగరంలోని ఇంద్రప్రస్థ హోటల్లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్టులు, స్ట్రోక్ నిపుణులు డాక్టర్ కృష్ణవేణి వానపాల, డాక్టర్ లక్ష్మీప్రియ ఇనపకోళ్ల, కామినేని క్లస్టర్ హెడ్ సునీల్ కుమార్లతో కలిసి ఈ సమావేశంలో మాట్లాడుతూ, కామినేని న్యూరో విభాగంలో సంక్లిష్ట స్ట్రోక్ కేసులకు అందించిన చికిత్సలు, అత్యాధునిక వైద్య విధానాలు, స్ట్రోక్ (పక్షవాతం) నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. గత కొన్నేళ్లుగా పలువురు బాధితులకు కామినేని వైద్య బృందం అత్యవసర స్ట్రోక్ చికిత్సలు అందించింది. ఉయ్యూరుకు చెందిన 65 ఏళ్ల మహిళకు స్ట్రోక్ లక్షణాలు ప్రారంభమైన ఆరు గంటల్లోనే ఆసుపత్రికి రావడంతో, మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే బేసిలర్ ఆర్టరీ పూర్తిగా మూసుకుపోయినట్లు గుర్తించారు. ఇది ప్రాణాలకు ముప్పు కలిగించే తీవ్రమైన పరిస్థితి. వెంటనే డాక్టర్ లక్ష్మీప్రియ ఇనపకోళ్ల, ఇంటర్వెన్షనల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ సుధీర్ చక్రవర్తి నేతృత్వంలోని వైద్య బృందం మెకానికల్ థ్రాంబెక్టమీ నిర్వహించి రక్తనాళంలో అడ్డంకిగా ఉన్న రక్తం గడ్డను తొలగించారు. ఈ చికిత్సతో మెదడుకు రక్తప్రసరణ పునరుద్ధరించడంతో మరుసటి రోజుకే బాధితురాలి ఆరోగ్యంలో గణనీయమైన మెరుగుదల కనిపించింది. రెండు నెలల అనంతరం నిర్వహించిన వైద్య పరీక్షల్లో ఆమె నాడీ సంబంధిత వైకల్యాలు లేకుండా పూర్తిగా కోలుకున్నట్లు డాక్టర్ లక్ష్మీప్రియ ఇనపకోళ్ల వెల్లడించారు. మరో కేసులో 65 ఏళ్ల వ్యక్తి తల తిరగడం, నడవడంలో అస్థిరత వంటి లక్షణాలతో ఆసుపత్రికి చేరుకోగా, పరీక్షల్లో వెర్టీబ్రోబేసిలర్ రక్తప్రసరణ వ్యవస్థలో తీవ్రమైన రక్తనాళాల సంకోచం ఉన్నట్లు గుర్తించారు. డాక్టర్ కృష్ణవేణి వానపాల, ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ సత్యనారాయణ నేతృత్వంలోని బృందం అత్యవసరంగా బేసిలర్ ఆర్టరీ స్టెంటింగ్ నిర్వహించింది. చికిత్స అనంతరం పేషెంట్ నాడీ సంబంధిత వైకల్యాలు లేకుండా కోలుకున్నాడు. మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడినప్పుడు తక్షణ చికిత్స అందకపోతే పక్షవాతం, స్పృహ కోల్పోవడం, ప్రాణాపాయం వంటి తీవ్రమైన పరిణామాలు సంభవించే అవకాశం ఉంది. ఇటువంటి సందర్భాల్లో రోగి పరిస్థితిని వేగంగా అంచనా వేయడం, అత్యాధునిక న్యూరో ఇమేజింగ్ ద్వారా రక్తనాళాల సమస్యను గుర్తించడం, తగిన చికిత్సను ఆలస్యం చేయకుండా ప్రారంభించడం కీలకమని డాక్టర్ కృష్ణవేణి వానపాల తెలిపారు. కామినేని క్లస్టర్ హెడ్ సునీల్ కుమార్ మాట్లాడుతూ, 'స్ట్రోక్ బాధితులకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు కామినేని ఆసుపత్రిలో ప్రత్యేక నిపుణుల బృందం, అత్యవసర స్ట్రోక్ అంచనా సదుపాయాలు, అధునాతన ఎంఆర్ఐ, న్యూరో ఇమేజింగ్ సదుపాయాలు, ఇంటర్వెన్షనల్ న్యూరాలజీ సేవలు, న్యూరోసర్జరీ సహకారం, పూర్తిస్థాయి ఇంటెన్సివ్ కేర్ యూనిట్, 24 గంటల ల్యాబ్ సేవలు, అధునాతన క్యాథెటరైజేషన్ ల్యాబ్ అందుబాటులో ఉన్నాయి. అవసరమైన రోగులకు రక్తనాళాల్లోని అడ్డంకులను తొలగించే మెకానికల్ థ్రాంబెక్టమీ, తగిన సందర్భాల్లో స్టెంటింగ్, కాయిలింగ్ వంటి ఎండోవాస్కులర్ చికిత్సలు అందించే సదుపాయం ఉంది. చికిత్స అనంతరం రోగులు తిరిగి సాధారణ జీవనానికి చేరుకునేందుకు ఫిజియోథెరపీ, పునరావాస సేవలు కూడా అందిస్తున్నారు. న్యూరాలజిస్టులు, ఇంటర్వెన్షనల్ నిపుణులు, ఇతర వైద్య విభాగాల సమన్వయంతో అత్యవసర పరిస్థితి నుంచి చికిత్స, తదుపరి పర్యవేక్షణ వరకు సమగ్ర సేవలు అందించడం ఈ విధానంలోని ప్రత్యేకత' అని వెల్లడించారు. అనంతరం డాక్టర్ లక్ష్మీప్రియ ఇనపకోళ్ల, డాక్టర్ కృష్ణవేణి వానపాల మాట్లాడుతూ, ఈ నెల 29న స్ట్రోక్ డే సందర్భంగా కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. స్ట్రోక్ లక్షణాలపై ప్రజల్లో అవగాహన పెంచడం కూడా స్ట్రోక్ డే కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అన్నారు. ముఖం ఒకవైపుకు వాలిపోవడం, చేయి లేదా కాలులో అకస్మాత్తుగా బలహీనత లేదా తిమ్మిరి, మాట తడబడటం, మాట అర్థం కాకపోవడం, సమతుల్యత కోల్పోవడం, తీవ్రమైన తల తిరగడం, చూపులో ఆకస్మిక మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. లక్షణాలు కనిపించిన వెంటనే అత్యవసర వైద్య సహాయం పొందాలని, అవి తగ్గిపోతాయని వేచి చూడకూడదని స్పష్టం చేశారు. స్ట్రోక్ వచ్చిన సమయం, మెదడు స్కానింగ్ ఫలితాలు, రక్తనాళాల పరిస్థితి, రోగి ఆరోగ్య స్థితిని బట్టి ఇంట్రావీనస్ థ్రాంబోలిసిస్ లేదా మెకానికల్ థ్రాంబెక్టమీ వంటి చికిత్సలను అందిస్తామని వివరించారు. అధిక రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ను నియంత్రణలో ఉంచడం, ధూమపానానికి దూరంగా ఉండటం, క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం ద్వారా స్ట్రోక్ ముప్పును తగ్గించుకోవచ్చని తెలిపారు. స్ట్రోక్ చికిత్సలో ప్రతి నిమిషం విలువైనదని, సకాలంలో ఆసుపత్రికి చేరుకోవడం వల్ల ప్రాణాలను కాపాడటంతోపాటు దీర్ఘకాలిక వైకల్యాలను నివారించే అవకాశాలు మెరుగుపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ హెడ్ సునీల్ కుమార్ మార్కెటింగ్ హెడ్ రామ రమణారావు తదితరులు పాల్గొన్నారు



బజ్జీల బండి వద్ద బజ్జీలు వేస్తూ , ఇస్త్రీ షాపు వద్ద ఇస్త్రీ చేస్తూ ప్రచారం చేసిన తెలుగుదేశం చైర్మన్ అభ్యర్థి నరేంద్రుల వినీత



జగ్గయ్యపేట అక్టోబర్ 24 మనం న్యూస్: కూటమి బలపరిచిన తెలుగుదేశం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నరేంద్రుల వినీత పట్టణ ప్రచార కార్యక్రమంలో వినూత్న రీతిలో తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రచార కార్యక్రమంలోభాగంగా బజ్జీల బండి వద్ద ఆగి అక్కడ స్వయంగా బజ్జీలను వేశారు. అలానే ఇస్త్రీ షాపు వద్ద స్వయంగా బట్టలను ఇస్త్రీ చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారాన్ని సాగిస్తున్నారు.వార్డు ప్రచారంలో భాగంగా ప్రచారం నిర్వహిస్తున్న నరేంద్రుల వినేత రోడ్డు పక్కన బజ్జీల బండి నిర్వహిస్తున్న చిరు వ్యాపారి వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, బడుగు బలహీన వర్గాల వారికి చిరు వ్యాపారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను వివరిస్తూనే స్వయంగా బజ్జీలను వేసి అందర్నీ ఆశ్చర్య చికితులను చేశారు. అలానే ఇస్త్రీ బండి వద్ద స్వయంగా ఇస్త్రీ చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ అభ్యర్థి నరేంద్రుల వినీత తండ్రి మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

నిత్యావసరల ధరలు పెరిగి కూటమి పాలనలో ప్రజలు అల్లాడుతున్నారు, వాగ్దానాల అమలులో ప్రభుత్వం విఫలం

జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న)



జగ్గయ్యపేట అక్టోబర్ 24 మనం న్యూస్: ప్రజా పాలన అంటూ వాగ్దానాలే తప్ప ఆచరణలో కూటమి ప్రభుత్వం విఫలమైందని నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుడు అల్లాడుతున్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ,రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి చిన్నా లు పట్టణంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. జగ్గయ్యపేట పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఇందులో భాగంగా పట్టణంలోని 7 వార్డులో పార్టీ నాయకులు, అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ పార్టీ అభ్యర్థులకు మద్దతు కోరారు. ఈ ప్రచార కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ,వారి సతీమణి తన్నీరు సుధారాణి, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజా గోపాల్ (చిన్న), పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మున్సిపల్ చైర్పర్సన్ అభ్యర్థి షేక్ హఫీజున్నిసా, 7 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పాగోల్ బ్యూలా ప్రియదర్శిని, ఆరో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బొజ్జ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, తమకు ఇచ్చిన హామీల అమలును ఓటర్లు నిశితంగా గమనిస్తున్నారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో



ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో అసంతృప్తి ఉందని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పెన్షన్లు, రేషన్ కార్డుల మంజూరు వంటి అంశాల్లో ప్రజల నుంచి లభిస్తున్న స్పందన తమకు ప్రోత్సాహాన్నిస్తోందని పేర్కొన్నారు. కూటమి నాయకులు ఎన్ని రాజకీయ ప్రయత్నాలు చేసినా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని ఇంటూరి రాజా గోపాల్ (చిన్న) అన్నారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అభ్యర్థులను గెలిపించండి.

జగ్గయ్యపేట పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని నాయకులు ప్రజలను కోరారు. మున్సిపల్ చైర్పర్సన్ అభ్యర్థి షేక్ హఫీజున్నిసా, ఐదో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పాగోల్ బ్యూలా ప్రియదర్శిని, ఆరో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బొజ్జ లక్ష్మిలకు తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

డబ్బు, మద్యం, కుల ప్రలోభాలకు లొంగ కుండ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కును వినియోగించుకోండి



నిఘా వేదిక రాష్ట్ర సమన్వయకర్త కర్లపాటి పిలుపు

జగ్గయ్యపేట, అక్టోబర్ 24: మనం న్యూస్ : డబ్బు మద్యం కుల ప్రలోభాలకు లొంగ కుండ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కును వినియోగించుకోవాలని నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్ కర్లపాటి వెంకట శ్రీనివాసరావు పిలుపు ఇచ్చారు. జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ప్రజాస్వామ్య విలువలు, నైతిక ఓటింపు అవగాహన కల్పించేందుకు ఎన్నికల నిఘా వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన పోస్టర్లను వేదిక రాష్ట్ర సమన్వయకర్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు, జగ్గయ్యపేట కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వర్లు విడుదల చేశారు. డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు లొంగకుండా, కులం ఆధారంగా కాకుండా అభ్యర్థుల పనితీరు, ప్రజాసేవ పట్ల నిబద్ధత, స్థానిక సమస్యలపై వారి అవగాహనను పరిగణనలోకి తీసుకుని ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తన కార్యాలయం లో కర్లపాటి మాట్లాడుతూ తాత్కాలిక ప్రయోజనాల కోసం తీసుకునే నిర్ణయాలు దీర్ఘకాలంలో ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభావం చూపుతాయన్నారు. ఓటర్లు తమ నిర్ణయాన్ని ఎలాంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా స్వేచ్ఛగా తీసుకోవాలన్నారు. ఓటు అనేది కేవలం ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే హక్కు మాత్రమే కాదని, ఈ ప్రాంత భవిష్యత్తును నిర్ణయించడంలో ప్రజలకు ఉన్న కీలకమైన సాధనమని పేర్కొన్నారు. అందుకే ఓటర్లు స్వతంత్రంగా ఆలోచించి, బాధ్యతతో నిర్ణయం తీసుకునేలా అవగాహన కల్పించడమే నిఘా వేదిక లక్ష్యం అని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం, ఉపాధి వంటి స్థానిక సమస్యలపై అభ్యర్థుల ప్రణాళికలను పరిశీలించాలని సూచించారు. ఎన్నికల హామీలు ఎంతవరకు ఆచరణ సాధ్యమో కూడా ఆలోచించాలన్నారు . ప్రతి ఓటరూ తన విచక్షణతో నిర్ణయం తీసుకోవాలని కోరారు.

అత్యధిక మెజార్టీతో కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం



మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటిబాబు పిలుపు

కంచికచర్ల అక్టోబర్ 24(మనం న్యూస్): కంచికచర్ల మండల పరిధిలోని కూటమి పార్టీ బలపరిచిన ఎంపీటీసీ జడ్పిటిసి పోటీ చేయుచున్న అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్థానిక మార్కెట్ యార్డ్ చైర్మన్ మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పరిటాల కూటమి ప్రభుత్వం బలపరిచిన..3..2.. ఎంపిటిసి సభ్యులైన కోగంటి శివ నాగమల్లేశ్వరి,తంగిరాల రమ్య నక్కలంపేట,పరిటాల ప్రచార కార్యక్రమంలో కోగంటి బాబు పాల్గొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు నక్కలంపేట గ్రామ ప్రజలతోమాట్లాడుతూ మన నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ శ్రీమతి తంగిరాల సౌమ్య నందిగామ నియోజక వర్గాన్ని అన్ని రంగాలలోఅభివృద్ధి పదంలో నడిపిస్తు కంచికచర్ల మండలంలో అనేక వేలకోట్ల ప్రభుత్వ నిధులతో డొంక రోడ్లను సిసి రోడ్ల గా మార్చిన ఘనత మన కోటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. అనంతరం కోగంటి బాబు పరిటాల గ్రామ ఎంపీటీసీ3..2 సభ్యుల గా పోటీ చేయుచున్న కోగంటి శివ నాగమల్లేశ్వరి తంగిరాల రమ్యలతో కలిసి నక్కల0 పేట ,పరిటాల , గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు గురించి ప్రజలకు కోగంటివివరించి ఓట్లను అభ్యర్థిస్తూ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోగంటి కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో కంచిక చర్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మాగంటి వెంకట రామారావు(అబ్బాయి) మాజీ ఎంపీపీ పరిటాల భాగ్యలక్ష్మి మాజీ ఎంపీటీసీ సభ్యులు మాగంటి చిన్న పుల్లారావు ఘనపనేని సాంబశివరావు అత్తులూరి సాయి డాక్టర్ వీరాస్వామి మాగంటి రామచంద్ర రావు గోపాలరావు గోపి బాలకృష్ణ శ్రీలక్ష్మి రజిత తంగిరాల ఇర్మియ తంగిరాల సుధాకర్ షేక్ రఫీ తదితర కూటమి నాయకులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డుకాకూడదు

ఎల్బీఆర్సీఈ విద్యార్థినికి సరస్వతి సేవా ఫౌండేషన్ ఆర్థిక చేయూత

రూ.20,000 ఆర్థిక సాయం అందజేత

విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో సరస్వతి సేవా ఫౌండేషన్ ముందుకు వచ్చింది

మైలవరం అక్టోబర్ 24 మనం న్యూస్: స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల (ఎల్బీఆర్సీఈ) లో చదువుతున్న లక్కసాని లహరి అనే విద్యార్థినికి ఫౌండేషన్ తరపున రూ.20,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఉమ్మడి అనంతపురం ప్రస్తుతం సత్య సాయి జిల్లా ఓబులదేవరచెరువు మండలం లోని నల్లచెరువుపల్లి అనే గ్రామానికి చెందిన లక్కసాని లహరి అనే విద్యార్థిని చాలా పేద రైతు కుటుంబం నుండి వచ్చినది. పదో తరగతి లో 92% మార్కులతో అలాగే వెంకటేశ్వర గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల లో పాలిటెక్నిక్ నందు 95% మార్కులతో ఉత్తీర్ణత చెంది ఈసెట్ లో 614 ఇంటిగ్రేటెడ్ ర్యాంక్ తో లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల (ఎల్బీఆర్సీఈ) లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ నందు రెండో సంవత్సరంలో ది 03-08-2026 ప్రవేశం పొందినది. పాలిటెక్నిక్ చదువులో మేటిగా రాణిస్తూ ఎన్ సి సి లో కూడా చేరి సి సర్టిఫికెట్ ఏ గ్రేడ్ తో పొందడం సాధారణ విషయం కాదు. విద్యాభ్యాసం చేస్తూ ఉండగా ది 03-09-2026 రోజు లహరి తల్లి ఉషారాణి వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్ళివస్తూ ఎప్పటినుండో మూర్ఛ వ్యాధి ఉన్నా, మూడు సంవత్సరాలుగా రాని వ్యాధి తో అకస్మాతుగా ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందింది. తండ్రి ప్రతాప రెడ్డి పేద రైతు. చాలీ చాలని పొలం. వ్యవసాయం కూడా అంతంత మాత్రం. లహరి తమ్ముడు కూడా పాలిటెక్నిక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. కుటుంబంలో ఒకరిని కోల్పోతే జరిగే నష్టం, బాధలను ఎవరు తీర్చలేరు. బాగా చదువుకొనే వారి చదువుకు ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకూడదని కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ వై.విజయభాస్కర్ రెడ్డి ఈ విషయాలను కళాశాల ప్రైవేట్ ఫౌండేషన్ స్కాలర్షిప్స్ కోఆర్డినేటర్ గూడూరు నాగి రెడ్డి కి తెలియజేసారు. నాగిరెడ్డి ద్వారా వెల్వడం గ్రామానికి చెందిన ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుడుముల అనిల్ కుమార్ రెడ్డి, సి ఈ ఓ, ఏ కె డెంటల్ ఎల్ ఎల్ సి, యూ ఎస్ ఏ వారికి తెలియజేయగా తక్షణమే భోజన నివాస వసతిగృహం రుసుముల కొరకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసారు. లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఎస్. నాగార్జున రెడ్డి, వై.విజయభాస్కర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థినికి ఈ మొత్తాన్ని కళాశాల హాస్టల్ ఫీజు కొరకు చెల్లించి రశీదు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం అమెరికా లోఉన్న అనిల్ కుమార్ రెడ్డి కి ఆర్థిక సహాయాన్ని పొందిన లహరి ఫోన్ ద్వారా కృతజ్ఞతలు తెలియజేసారు. బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని తర్వాత ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు నీవు కూడా సహాయం చేయమని, కళాశాలలో ఉండే 3 సంవత్సరాలు నీకు ఎటువంటి సహాయంకావాలన్నా నాగిరెడ్డి ద్వారా తెలిపితే సహాయం చేస్తానని అన్నారు. ఈ విషయాన్ని కళాశాల ప్రైవేట్ ఫౌండేషన్ స్కాలర్షిప్స్ కోఆర్డినేటర్ గూడూరు నాగి రెడ్డి తెలియజేసారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, విద్య ద్వారానే ఆర్థిక అసమానతలను అధిగమించి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. దాతలు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పరచుకొని, క్రమశిక్షణతో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఎస్.నాగార్జున రెడ్డి, వై.విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయంను అందించిన సరస్వతి సేవా ఫౌండేషన్ను పలువురు అభినందించారు.



కూటమి ప్రచార హోరులో వేల్పులు మౌనిక గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న కూటమి నాయకులు

కంచికచర్ల అక్టోబర్ 24(మనం న్యూస్); కూటమి ప్రభుత్వ 6 సిగ్మెట్అభ్యర్థిని వేల్పులు మౌనిక విజయాన్ని కాంక్షిస్తూ కూటమి నాయకులు శనివారం చెవిటికల్లు సెంటర్ నందు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యురాలు వేల్పుల మౌనిక కూటమి నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా 6 సిగ్నెట్ అభ్యర్థిని వేల్పుల మౌనిక ప్రజలతో మాట్లాడుతూ సెగ్మెంట్ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం అందుబాటులో ఉండి సెగ్మెంట్ నందు ఏ సమస్య వచ్చినా వేనువెంటనే కూటమి నాయకుల అండతో కలిసి పరిష్కరించే దిశగా చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. కూటమి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పదంలో



దూసుకుపోతుందన్నారు. సెగ్మెంట్ అభివృద్ధి కోసం వేల్పుల మౌనికను, కంచికచర్ల జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేయుచున్నముర్రకొండ ఏడుకొండల ను తమ ఓట్లు వేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల సొసైటీ అధ్యక్షులు గుత్త రత్నం క్లస్టర్ ఇంచార్జ్ తాడపనేని లక్ష్మణరావు విజయవాడ పార్లమెంటు కమిటీ ఉపాధ్యక్షులు వేమా వెంకటరావు సీనియర్ టిడిపి నాయకులు షేక్ బాజీ గ్రంధి దుర్గారావు యూనిట్ఇంచార్జ్ వాసు బ్రెరిబూత్ ఇంచార్జ్ శంకర్రావు బ్రెరి నాగవరపు స్వామి ఎడ్ల రాజు దియ్యాల జోజి మేరీ తదితర కూటమి ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇంద్రియా 'ఫెస్టివల్ ఆఫ్ లవ్' ప్రచారం ఆవిష్కరణ

గుంటూరు అక్టోబర్ 24 మనం న్యూస్: ఆదిత్య బిర్లా జ్యువెలరీకి చెందిన ఇంద్రియా, దీపావళి సందర్భంగా నటి అదితి రావు హైదరీ, సిద్ధార్థ్ నటించిన 'ఫెస్టివల్ ఆఫ్ లవ్' ప్రచారాన్ని ఆవిష్కరించింది. పండుగ వేడుకల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధాలకు ఉన్న ప్రాధాన్యతను ఈ ప్రచారం చాటిచెబుతుంది. దీపావళి ఏర్పాట్లలో బిజీగా ఉన్న జంట మధ్య చోటుచేసుకునే సరదా సంభాషణలు, చిన్నచిన్న ప్రేమ వ్యక్తీకరణలను ఇందులో చూపించారు. ఈ ప్రచారం ద్వారా ఆభరణాలను అలంకరణకే పరిమితం చేయకుండా, భావోద్వేగాలను వ్యక్తపరిచే సాధనాలుగా ఇంద్రియా పరిచయం చేస్తోంది. సంస్థ సీఈఓ సందీప్ కోఫ్లే మాట్లాడుతూ, వినియోగదారులతో భావోద్వేగ అనుబంధాన్ని పెంపొందించేందుకు ఈ ప్రచారం దోహదపడుతుందని తెలిపారు. మార్కెటింగ్ విభాగాధిపతి శాంతి స్వరూప్ పాండా, సృజనాత్మక రూపకల్పనలో భాగస్వాములు పండుగలలోని ఆత్మీయ క్షణాలను సహజంగా ఆవిష్కరించామని పేర్కొన్నారు. ఇదే సందర్భంగా ఇంద్రియా 22 క్యారెట్ల బంగారంతో రూపొందించిన 'పద్మిక' పండుగ ఆభరణాల కలెక్షన్ను కూడా విడుదల చేసింది. లక్ష్మీదేవి, కమలం, సంపద, శుభారంభాల స్ఫూర్తితో రూపొందించిన ఈ కలెక్షన్లో నెక్లెస్లు, చెవిరింగులు, గాజులు ఉన్నాయి. సంప్రదాయ గులాబీ మీనాకారీ కళను ఆధునిక డిజైన్లతో మేళవించి ఈ ఆభరణాలను రూపొందించారు.



నిరంతరం అందుబాటులో ఉంటా ఇంట్లో ఒకరినిగా ఆదరించి నన్ను గెలిపించండి

నాలుగో సిగ్మెట్ అభ్యర్థి

పసుపులేటి గోపాలకృష్ణ

కంచిచర్ల అక్టోబర్ 24(మనం న్యూస్): కంచిచర్ల మండలం 4వ సిగ్మెట్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా ఇంట్లో ఒకరినిగా ఆదరించి నన్ను గెలిపించండి అంటూ జనసేన కూటమి బలపరిచిన అభ్యర్థి పసుపులేటి గోపాలకృష్ణ (గోపి) పేర్కొన్నారు.4 సిగ్నెట్ ఎంపీటీసీ అభ్యర్థి పసుపులేటి గోపి శనివారం కూటమి నాయకులతో కలిసి గొట్టుముక్కల రోడ్డు ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ కూటమి నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష రాష్ట్ర అభివృద్ధితోపాటు పేద మధ్య తరగతుల ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్నారని వారు రాష్ట్రానికి ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలే గెలుపునకు మూలమని ఆయన అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆశీస్సులతో నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ శ్రీమతి తంగిరాల సౌమ్య సారధ్యంలో కంచికచర్ల ఏఎంసీ చైర్మన్ కోగంటి బాబు ఆధ్వర్యంలో కంచికచర్ల 4 సిగ్మెట్ లోనున్న అనేక మౌలిక వసతులు కల్పిన ధ్యేయంగా పని చేస్తానని గోపి ప్రజలు తెలియజేశారు. ప్రజల సమస్యల





పరిష్కారానికి నిరంతరం శ్రామికుడు లాగా పనిచేస్తామన్నారు. 4 వ సిగ్నెంట్ నందు మౌలిక వసతుల సదుపాయాల కల్పనతో పాటు యువతకు అవసరమైన సౌకర్యాలను అందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. తనను పరాయి వాడిగా కాకుండా మీ ఇంట్లో ఒకరిగా మీ కుటుంబ సభ్యుడిగా భావించి నన్ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా కూటమి నాయకుల తో కలిసి పసుపులేటి గోపి ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు నన్నపనేని నరసింహారావ టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా కిషోర్ రాష్ట్ర బీసీ సెల్ నాయకులు అల్లడి కోటేశ్వరరావు విజయవాడ పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు వేమా వెంకట్రావు నంబూరు నాగేశ్వరరావు దాసరి రాము బూత్ ఇంచార్జ్ నంబూరు దుర్గారావు షేక్ బాజీఎన్టీఆర్ జిల్లా ఎస్టీ సెల్ సెక్రెటరీ బాణావతి సుధాకర్ నాయక్ మండల మాజీ ఎస్టీ సెల్ నాయకులు సైదులు వేమా మణికంఠ చింతల చంద్రకళ గ్రంధి దుర్గారావు బూర్గుల వంశి కొప్పాల వెంకటలక్ష్మి చలువాదినాగేశ్వరరావు సయ్యద్ హుస్సేన్ నన్నపనేని నరసింహారావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

ఎస్టీ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలి



లేకపోతే రెబల్ గా బరిలోకి టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి పిండ్రాల పుల్లయ్య

గాంధీనగర్ అక్టోబర్ 24 మనం న్యూస్: విజయవాడ రూరల్ మండల జడ్పీటీసీ స్థానానికి పోటీ ఆసక్తికరంగా మారింది.జడ్పీటీసీ స్థానం జనరల్ కేటగిరీకి కేటాయించడంతో టీడీపీ సీనియర్ నాయకుడు ఎస్టీ సెల్ కార్యదర్శి పిండ్రాల పుల్లయ్య నామినేషన్ దాఖలు చేశారు. గురువారం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. కూటమి సమీకరణాల నేపథ్యంలో రూరల్ మండల జడ్పీటీసీ బీజేపీ కి కేటాయించటం తో పుల్లయ్య రెబల్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. మండలంలో తెలుగుదేశం పార్టీ పుట్టిన నాటి నుంచి నేటి వరకు సేవలందిస్తున్న అని అన్నారు.పార్టీ తరుపున ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీకి అండగా నిలుస్తు, పార్టీ కష్టకాలం లో సైతం అండగా నిలబడి గన్నవరం నియోజకవర్గం లో పార్టీ ని కాపాడుకుంటువస్తున్న నాకు అవకాశం కల్పించకుండా పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని పుల్లయ్య తప్పు బట్టారు. బీజేపీ అభ్యర్థికి జడ్పీటీసీ ఇస్తే టీడీపీ తరుపున రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తానని హెచ్చరించారు.నాకు అన్ని వర్గాల్లో ఆదరణ ఉందని, గ్రామ గ్రామాన సత్ససమందాలు కలిగిన నాకు కాకుండా వేరే వారికీ కేటాయిస్తే ఓడించితిరుతానని తెలిపారు.తనకు అవకాశం కల్పిస్తుందనే ఆశతో నామినేషన్ వేసినట్లు ఆయన తెలిపారు. జడ్పీటీసీ స్థానం జనరల్ కేటగిరీ కావడంతో పోటీ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన తనకు పార్టీ అధిష్టానం, నాయకులు అవకాశం కల్పించాలని ఆశాభవన్నీ వ్యక్తం చేసారు.పార్టీ నిర్ణయానికి ఇప్పటి వరకు కట్టుబడి పని చేసానని స్పష్టం చేశారు.పార్టీ తరుపున నామినేషన్ వేసిన నాకు కాకుండా బీజేపీ అభ్యర్థికి కేటాయిస్తే ఓడించి తీరుతానని హెచ్చరించారు పిండ్రాల పుల్లయ్య.

మార్కెట్లోకి ఒప్పో ఫైండ్ ఎక్స్10 సిరీస్ ప్రీమియం స్మార్ట్‌ఫోన్స్



గాంధీనగర్ అక్టోబర్ 24 మనం న్యూస్: ప్రీమియం స్మార్ట్‌ఫోన్ విభాగంలో ఒప్పో ఇండియా ఫైండ్ ఎక్స్10, ఫైండ్ ఎక్స్10 ప్రో మ్యాక్స్ నమూనాలతో కూడిన నూతన శ్రేణిని విడుదల చేసింది. హాసెల్బ్లాడ్ సహకారంతో అభివృద్ధి చేసిన ఈ శ్రేణిలో ప్రో మ్యాక్స్ నమూనా మూడు 200 మెగాపిక్సెల్ కెమెరాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 8,000 ఎంఏహెచ్ సామర్థ్యమున్న బ్యాటరీ, వేగవంతమైన ఛార్జింగ్ సదుపాయాలను అందించారు. ప్రో మ్యాక్స్ అత్యాధునిక 2 నానోమీటర్ల మీడియాటెక్ డైమెన్సిటీ 9600 ప్రో ప్రాసెసర్ను అమర్చారు. నూతన కలర్ఓఎస్ 17లో కృత్రిమ మేధ ఆధారిత సదుపాయాలు, ఫొటోల సవరణ, భద్రతా లక్షణాలను ప్రవేశపెట్టారు. వీడియో చిత్రీకరణ కోసం ఎనిమిది కే నాణ్యతతో చిత్రీకరించే సదుపాయాన్ని కల్పించారు. ఈ శ్రేణితో పాటు 8.8 అంగుళాల తెరతో కూడిన ప్యాడ్ మినీ టాబ్లెట్, డైనాడియో సహకారంతో రూపొందించిన ఎంకో ఎక్స్4 చెవిలో ధరించే శ్రవణ పరికరాలు, 10,000 ఎంఏహెచ్ సామర్థ్యమున్న విద్యుత్ నిల్వ పరికరాన్ని కూడా ఆవిష్కరించింది. ఫైండ్ ఎక్స్10 ధర రూ.1,39,999 నుంచి ప్రారంభం కాగా, ప్రో మ్యాక్స్ ధర రూ.1,99,999గా నిర్ణయించారు. ప్యాడ్ మినీ ధర రూ.94,999, ఎంకో ఎక్స్4 ధర రూ.19,999, విద్యుత్ నిల్వ పరికరం ధర రూ.2,199గా ప్రకటించారు.

విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

నందిగామ, అక్టోబర్ 24,మనం న్యూస్: ప్రపంచ మానసిక ఆరోగ్య మాసం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో శనివారం నందిగామలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా జీసీడీఓ విశ్వభారతి, సమగ్ర శిక్ష పీఎంయూ కోఆర్డినేటర్ దివ్య సలహాలు, సూచనలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నందిగామ మండల మానసిక ఆరోగ్య కౌన్సిలర్ కొమ్మూరి నరసింహారావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా ఆసుపత్రి సీనియర్ సర్జన్ డాక్టర్ ఎం. సింధూర విద్యార్థులకు మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యతను వివరించారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు చదువులో ఎదురయ్యే ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కోవడం, భావోద్వేగాలను నియంత్రించుకోవడం, సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కౌన్సిలర్లతో తమ అభిప్రాయాలను పంచుకోవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లను అధికంగా వినియోగించడం, ఆన్లైన్ గేమ్స్కు ఎక్కువ సమయం కేటాయించడం వల్ల చదువు, నిద్ర, ఏకాగ్రత, వ్యక్తిగత సంబంధాలపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉందని వివరించారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అవసరాలకు అనుగుణంగా, పరిమితంగా వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో అనవసరమైన ఒత్తిడికి గురికాకుండా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని, సమయపాలన పాటిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు తమ సమస్యలను దాచుకోకుండా పాఠశాల కౌన్సిలర్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చదువుతో పాటు ఆరోగ్యకరమైన అలవాట్లు, మంచి ప్రవర్తన, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనా విధానాన్ని పెంపొందించుకోవడం ద్వారా జీవితంలో లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నందిగామ మండల మానసిక ఆరోగ్య కౌన్సిలర్ కొమ్మూరి నరసింహారావు, వత్సవాయి మండల కౌన్సిలర్ ప్రభావతి, చందర్లపాడు మండల కౌన్సిలర్ జ్యోతి, జి. కొండూరు మండల కౌన్సిలర్ వైడుర్యం విద్యార్థులకు మానసిక ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు చేశారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, భావోద్వేగాలను గుర్తించడం, పరీక్షల భయాన్ని అధిగమించడం, ఏకాగ్రతను మెరుగుపరచుకోవడం, సమయ నిర్వహణ, మంచి స్నేహ సంబంధాలను కొనసాగించడం వంటి అంశాలను వివరించారు. కేవలం ఉపన్యాసాలకే పరిమితం కాకుండా, విద్యార్థులు చురుకుగా పాల్గొనేలా వివిధ ఆచరణాత్మక కృత్యాలు, పరస్పర చర్చలు, ఉదాహరణల ద్వారా మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యతను తెలియజేశారు. సమస్యలను ఎదుర్కొంటున్న తోటి విద్యార్థులను ఎగతాళి చేయకుండా, వారి భావాలను గౌరవిస్తూ, అవసరమైనప్పుడు సహాయం అందించాలని సూచించారు. మానసిక ఆరోగ్య సమస్యలపై అపోహలను తొలగించి, సహాయం కోరడాన్ని సహజమైన విషయంగా భావించే వాతావరణాన్ని పాఠశాలల్లో కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో మానసిక ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని, పాఠశాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సానుకూల దృక్పథం, ఆత్మవిశ్వాసం, సమస్యలను పరిష్కరించుకునే సామర్థ్యం పెంపొందించవచ్చని కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థుల మానసిక శ్రేయస్సును పెంపొందించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.



రొమ్ము క్యాన్సర్‌పై అవగాహనతోనే మెరుగైన ఫలితాలు

గాంధీనగర్ అక్టోబర్ 24 మనం న్యూస్: రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడం, వ్యాధిని ముందుగానే గుర్తించడం, సకాలంలో చికిత్స పొందడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని మాన్‌కైండ్ ఫార్మా తెలిపింది. పింక్ అక్టోబర్ ప్రచారంలో భాగంగా సంస్థ చేపట్టిన '1 మిలియన్ లైవ్స్' కార్యక్రమం ద్వారా ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పిస్తోంది. రొమ్ములో కణితి, పరిమాణం లేదా ఆకారంలో మార్పులు, చర్మం, చనుమొనల్లో మార్పులు, అసాధారణ స్రావాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని సూచించింది. ఈ లక్షణాలన్నీ క్యాన్సర్ను సూచించకపోయినా, వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని పేర్కొంది. మాన్‌కైండ్ ఫార్మా సీనియర్ ప్రెసిడెంట్ అతీష్ మజుందార్ మాట్లాడుతూ, ఆరోగ్యంపై ముందస్తు నిర్ణయాలు తీసుకునేలా ప్రజలను ప్రోత్సహించడమే తమ లక్ష్యమన్నారు. హైదరాబాద్ రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్, డైరెక్టర్ డాక్టర్ రాజేష్ బొల్లం మాట్లాడుతూ, వయసు, వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితుల ఆధారంగా వైద్యుల సూచన మేరకు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అవసరాన్ని బట్టి మామోగ్రఫీ, హెచ్ఈఆర్2 పరీక్షలు వ్యాధి నిర్ధారణకు, చికిత్స నిర్ణయానికి దోహదపడతాయన్నారు. జూన్ 2026లో ప్రారంభించిన కార్యక్రమంలో 500 మందికి పైగా ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇచ్చినట్లు, 285 మంది వైద్యులు 10 లక్షల కుటుంబాలకు అవగాహన కల్పించేందుకు ప్రతిజ్ఞ చేసినట్లు సంస్థ వెల్లడించింది.

విజయవాడ ప్రజల సంక్షేమం అభివృద్ధి నా ధ్యేయం



స్వతంత్ర మేయర్ అభ్యర్థి కూతల రాజశేఖర్

గాంధీనగర్ అక్టోబర్ 24 మనం న్యూస్: విజయవాడ ప్రజల సంక్షేమం,అభివృద్ధి నా ధ్యేయం అని విజయవాడ స్వతంత్ర మేయర్ అభ్యర్థి కోతల రాజేశ్ఖర్ అన్నారు. శనివారం విజయవాడ ప్రెస్ క్లబ్ లోఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాననీ ప్రజలు నాకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే, 86 డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి విజయవాడ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ప్రజలకు సంబంధించిన ఆహారం, ఆరోగ్యం, విద్య వంటి మౌలిక అవసరాలతో పాటు చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులు, రోజు కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,ప్రజలకు అందుబాటులో ఉంటూ, నేను చేసే ప్రతి పనికి ప్రజలకు జవాబుదారీగా ఉంటాను. అదేవిధంగా, డివిజన్లలో డ్రైనేజీ వ్యవస్థ, మరుగుదొడ్ల సౌకర్యాలు, ముఖ్యంగా మహిళలకు అవసరమైన వసతులు, స్వచ్ఛమైన తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాల ఏర్పాటు మరియు ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు.ప్రజల సమస్యలను నా సమస్యలుగా భావించి, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తూ, విజయవాడలోని 86 డివిజన్ల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయడమే నా ప్రధాన లక్ష్యం అని మీ అమూల్యమైనా ఓటును ఉంగరం గుర్తుపై వేసి నన్ను గెలిపించవలసినదిగా కోరుతున్నామని తెలిపారు.

నందిగామ మున్సిపాలిటీ ఎన్నికలు

జోరుగా 31వ వార్డ్ ఎన్నికల ప్రచారం



నందిగామ, అక్టోబర్ 24, మనం న్యూస్: నందిగామ మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డు (అనాసాగరం) నందు కూటమి ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది.31వ వార్డు కూటమి అభ్యర్థి దామల రాజేష్ గ్లాసు గుర్తుకి, అలాగే మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి శాఖమూరు వంశీధర్ సైకిల్ గుర్తుకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కూటమి నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి మరియు జనసేన నాయకులు పూజారి రాజేష్, కొట్టే బద్రి, గుండాల బాలాజీ, దుగ్గిదేవి గోపీకృష్ణ, ఇంటిమాల ఆనంద్, చాకిరీ శ్రీను, దామల రవి తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందిగమ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుంకర సూర్యనారాయణ ప్రధమ వర్ధంతి



నందిగామ, అక్టోబర్ 24,మనం న్యూస్: శనివారం నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుంకర సూర్యనారాయణ ప్రధమ వర్ధంతిని బార్ అసోసియేషన్ సెక్రటరీ మరియు ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ వరదబోయిన విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యర్రం రెడ్డి బాబురావు, నండ్రు శ్రీరామ్మూర్తి, చావలి సాంబశివరావు, దాసరి వెంకటరావు, చిరుమామిళ్ల శ్రీను, టివివిఎస్ శర్మ,దర్శి అర్జున్, బొమ్మిశెట్టి ఫణి కుమార్,వేల్పుల స్వామి, బొబ్బలపాటి భాస్కర్, ఉప్పులూరి డేవిడ్ బాలు, ఎన్.లక్ష్మీనారాయణ, చిరుమామిళ్ల కిరణ్, వై.రామారావు, షేక్ సైదా, చింతలపూడి కేశవరావు మరియు ఇతర న్యాయవాదులు మరియు అడ్వకేట్ క్లర్క్ వేల్పుల కోటి పాల్గొని సుంకర సూర్య నారాయణకి ఘనంగా నివాళ్ళు అర్పించారు.

బ్రహ్మాంని మున్సిపల్ చైర్మన్‌గా గెలిపించాలి

ఓటర్లను అభ్యర్థించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు.

నందిగామ పట్టణంలో అభివృద్ధికి బాటలు వేసిందే...

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్టీ హయాంలో...

మరింత అభివృద్ధి జరగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి.



నందిగామ, అక్టోబర్ 24,మనం న్యూస్: నందిగామ పట్టణంలోని 10, 11 వ వార్డులు నెహ్రూనగర్ - కాకానగర్ లలో ఇంటింటికి తిరుగుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎన్నికల ప్రచారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు నిర్వహించారు. గత ఐదేళ్ల కాలంలో మా హయాంలో మంజూరు చేయించిన 100 పడకల ఆసుపత్రి - కేంద్రీయ విద్యాలయం నిర్మాణాలకు స్థలాలను మార్చారు తప్పితే ఈ రెండున్నరేళ్లలో తెలుగుదేశం పాలకులు నందిగామకు చేసిందేమీ లేదని - మంజూరు చేయించింది ఏమీలేదని ఓటర్లకు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు వివరించారు. మధ్యలో ఆగిపోయిన అభివృద్ధి కొనసాగాలంటే మరింత అభివృద్ధి జరగాలంటే మంచి వ్యక్తి చల్లా బ్రహ్మేశ్వరరావు (బ్రహ్మం) ని మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా - కౌన్సిలర్ అభ్యర్థులగా పోటీ చేయుచున్న నాదెండ్ల నరేంద్ర, పబ్బరాజు జగన్ లను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కోరారు. ప్రజలు అందుబాటులో ఉండే వ్యక్తులు మంచి వ్యక్తులు యువకులకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున అవకాశం ఇచ్చాం వారిని గెలిపించి మంచి చేసే వారికి మరిన్ని అవకాశాలు కల్పించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, న్యాయవాదులు ఈశ్వరప్రగడ రంగారావు, పింగళి లక్ష్మీనారాయణ, నల్లాని కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ అభివృద్ధి చేసింది మేమే...



మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు

నందిగామ,అక్టోబర్ 24,మనం న్యూస్: నందిగామ పట్టణంలో మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మునిసిపల్ చైర్మన్ అభ్యర్థి చల్లా బ్రహ్మేశ్వర రావుతో కలసి పలు వార్డులలో పర్యటించారు. సీఎం రోడ్ - చందర్లపాడు రోడ్ - రామన్నపేట రోడ్ ను అభివృద్ధి చేసింది మేమే అని చెప్పారు. రామన్నపేట రోడ్ లో డివైడర్లు పగలగొట్టి - కేబుల్ లు అమ్ముకున్నది మీరు కాదా అని అన్నారు. మా మీద ఉన్న కోపాన్ని మహాత్మ గాంధీ గారి మీద - జాతీయ జెండా మీద చూపిస్తారా మీరు అని అన్నారు. ఈ మూడేళ్లలో ఎప్పుడైనా గాంధీ సెంటర్ ఉన్న గాంధీ గారి విగ్రహానికి ఒక్కసారైనా దండ వేశారా మీరు సూటిగా ప్రశ్నించారు.జాతీయ జెండా ఊడిపోయి రెండున్నరేళ్లు అవస్తుంది... కనీసం అదైనా పెడదామనే విజ్ఞానం లేని మీరు. కోట్ల రూపాయలతో నందిగామ అభివృద్ధి చేశారా, జనం నవ్విపోతారు జాగ్రత్త అని అన్నారు. మేము విస్తీరణ చేసిన రామన్నపేట రోడ్డు పరిస్థితి ఈ రెండేళ్లగా ఎలా ఉందో కనబడుతుందా.. డ్రెయిన్ మాదిరి రోడ్ల మీద నీరు ప్రవహిస్తూ కనబడుతుంది. ఇది బాగుచేయడం చేతగాని మీరు నందిగామ అభివృద్ధి చేస్తారా అని ఎద్దేవా చేశారు.

ముగిసిన నామినేషన్ పరిశీలన ప్రక్రియ.



నందిగామ,అక్టోబర్ 24,మనం న్యూస్: నందిగామ పట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల నామినేషన్ పరిశీలన ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో శనివారం ఎన్నికల అధికారులు నిర్వహించారు. ఎన్నికల అధికారిని రుక్సానా సుల్తానా బేగం,ఏ ఆర్ ఓలు నూతక్కి సురేష్ బాబు, ఆర్ వి ఎస్ ప్రసాదరావులు 81 ఎంపీటీసీ సభ్యుల నామినేషన్లు పరిశీలించారు. వీటిలో తెలుగుదేశం 28, వైసీపీ 29, జనసేన 6, స్వతంత్ర అభ్యర్థి ఒకరు కాగా కొణతమాత్మకూరు గ్రామానికి చెందిన మంద ఏసోబు అభ్యర్థి తన నామినేషన్ ఉపసంహరించుకోగా, మిగిలిన 17 డబ్బి నామినేషన్లు ఉన్నాయి. ఎన్నికల అధికారులు పరిశీలించిన 63 ఎంపీటీసీ సభ్యుల నామినేషన్, జాబితాను సమాచారం కోసం మండల పరిషత్ కార్యాలయం నోటీసు బోర్డులో ఏర్పాటు చేశారు.

నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ నామినేషన్ల పరిశీలన



నందిగామ,అక్టోబర్ 24,మనం న్యూస్: నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ సభ్యుల నామినేషన్ పరిశీలన ప్రక్రియ కొనసాగుతోంది. ఎన్నికల అధికారులు అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నామినేషన్ పరిశీలనకు వివిధ గ్రామాల నుండి అభ్యర్థులు తమ పత్రాలతో హాజరయ్యారు. అధికారులు నామినేషన్లలోని వివరాలు, అఫిడవిట్, ఇతర ధ్రువపత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద సందడి నెలకొంది.

జ్ఞానమహేశ్వర్ ప్రేరణ ఉత్తవ్‌కి పోటీకి అర్హత



వీరులపాడు, అక్టోబర్ 24, మనం న్యూస్: ఎన్టీఆర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 'ప్రేరణ ఉత్సవ్' పోటీలలో జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన జుజ్జూరు పీఎంశ్రీ పాఠశాల విద్యార్థి కావేటి జ్ఞాన మహేశ్వర్ ను కంచికచర్ల సాయి సిద్ధార్థ్ కళాశాల యాజమాన్యం సత్కరించారు . ఈ సంవత్సరం డిసెంబర్ 6 నుంచి గుజరాత్లో జరిగే 'ప్రేరణ' (ఖఖఖఅఅ) కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ నుంచి జ్ఞాన మహేశ్వర్ పాల్గొనటం అభినందనీయమని సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ కందుల వెంకట్రావు అన్నారు . జుజ్జూరు గ్రామం లోని ప్రజలు సంతోషం వ్యక్తపరిచినారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శనీశ్వర స్వామికి తైలాభిషేకం



నందిగామ,అక్టోబర్ 24,మనం న్యూస్: నందిగామ మండలంలో శని త్రయోదశి త్రయోదశి పురస్కరించుకొని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. నందిగామ మండలం కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయం, గోళ్ళమూడి శంభు లింగేశ్వర స్వామి దేవాలయం, దామలూరు రాఘవాపురం రామలింగేశ్వర స్వామి దేవాలయాలో భక్తులు బారులు తీరి నవగ్రహాలకు ప్రత్యేక పూజలు, శనీశ్వర స్వామికి తైలాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందిగామ పట్టణం రామలింగేశ్వర స్వామి దేవాలయం, భాస్కరానందన్ ఆశ్రమంలో నవగ్రహాలకు అర్చక స్వాములు ఎడవల్లి సీతారామ ప్రసాద్ శర్మ, ఆంజనేయ ప్రసాద్ శర్మ, శేష సాయి శర్మల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణ నడుమ నవగ్రహాలకు విశేష అర్చనలు శనీశ్వర స్వామి తైలాభిషేకాలు జరిగాయి. ఆయా దేవాలయాల్లో భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తెలుగుదేశం పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి శాఖమూరు వంశీధర్ కు మద్దతు తెలిపిన నందిగామ నాయి బ్రాహ్మణ యూనియన్



నందిగామ, అక్టోబర్ 24,మనం న్యూస్: నందిగామ మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ చైర్మన్ అభ్యర్థి శాఖమూరు వంశీధర్ ని నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తమ సంఘం తరపున పూర్తి మద్దతు తెలిపారు. వంశీధర్ మున్సిపల్ చైర్మన్ గా గెలిచి నందిగామ అభివృద్ధికి కృషి చేయాలని, తమ వర్గ సమస్యల పరిష్కారానికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ యూనియన్ ప్రెసిడెంట్ రాయల శ్రీను, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. శాఖమూరు వంశీధర్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి, అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.